ఈ-పేపర్ తెలుగు డైలీ | 8PM

# ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.in/

శుక్రవారం, జూన్ 5, 2026

## రాష్ట్రవ్యాప్తంగా 3 రోజుల పాటు భారీ వానలు..

### పలు జిల్లాలకు హెచ్చరికలు జారీ

**ఇయ్యా ల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 5:**
రాష్ట్రంలో మూడు రోజుల పాటు ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉన్నట్లు తెలిపింది. ఇవాళ రంగారెడ్డి, సంగారెడ్డి, వికారాబాద్, నాగర్ కర్నూల్, మహబూబ్?నగర్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వెల్లడించింది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలను జారీ చేసింది. శనివారం (రేపు) నల్గొండ, సూర్యాపేట, వరంగల్, హనుమకొండ, నాగర్?కర్నూల్ జిల్లాలకు భారీ వర్ష సూచన చేసింది. రాష్ట్రంలోని మిగతా అనేక ప్రాంతాల్లో తేలిక పాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. వర్షాల కారణంగా రాష్ట్రంలో రానున్న నాలుగు రోజుల్లో క్రమంగా రెండు నుండి మూడు



డిగ్రీల ఎండ తగ్గే అవకాశం ఉన్నట్లు పేర్కొంది. గరిష్ఠ ఉష్ణోగ్రతల నుంచి కాస్త ఉపశమనం లభించనున్నట్లు ప్రకటించింది.



భూముల రేట్లు డబుల్.. ఇయ్యాల్టి నుంచే అమల్లోకి.. ఎక్కడ ఎంత పెరిగిందంటే..? 2




వడ్డీ రేట్లపై ఆర్‌బీఐ కీలక ప్రకటన...రెపో రేటును 5.25 శాతం వద్ద యథాతథం 2




భారత్‌తో ట్రేడ్ డీల్‌పై ట్రంప్ కీలక ప్రకటన 2



ఫోన్‌లో మునిగిపోయింది ..తెరిచి ఉన్న మ్యాన్‌హోల్‌లో తేలింది..! 3

- నియోజకవర్గంలో నీళ్ల లొల్లి.. చుక్క నీటి కోసం చుక్కలు..!
- ఏసీ రూములల్ల అధికారులు.. ఎండలల్ల జనం బేజార్!
- గొంతుకెండుతున్నా పట్టించుకోని జలమండలి..
- 'ఫోన్లు ఎత్తరా? ..బస్తీలకొచ్చి సూడరా?' అంటూ మండిపడ్డ బీఆర్ఎస్ నేత దూసరి..
- ఆఫీసు ముట్టడిస్తామని వార్నింగ్..!




# గుక్కెడు నీళ్ల కోసం..
# అల్లాడుతున్న అంబర్‌పేట

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్‌పేట, జూన్ 5:**
యాడ జూసిన ఎండలు దంచికొడుతుంటే.. గొంతు తడుపుకుందామంటే గుక్కెడు నీళ్లు దొరకక అంబర్‌పేట జనం అల్లాడిపోతున్నారు. ఎండల తీవ్రత ఒకత్తయితే.. వాటర్ బోర్డు అధికారుల నిర్లక్ష్యం ఇంకోత్తయింది. నియోజకవర్గంలోని దాదాపు అన్ని డివిజన్లలో సమస్యతోటి పేదోళ్లు కన్నీళ్లు పెట్టుకుంటే.. జలమండలి ఆఫీసర్లు మాత్రం ఏసీ రూములకెళ్లి బయటికి వస్తలేరు. నల్లా ఎప్పుడొస్తదా అని కండ్లు కాయలు కాసేలా ఎదురుచూడడం ఇక్కడి

### ఏసీ గదులకెళ్లి బయటకి రారా?..

అంబర్‌పేట నియోజకవర్గంలో నీళ్ల సమస్యపై బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దూసరి శ్రీనివాస్ గౌడ్ జలమండలి అధికారులపై నిప్పులు చెరిగారు. గత రెండు నెలలుగా బస్తీల్లో, కాలనీల్లో జనం కలుషిత నీళ్లతో, లో-ప్రెషర్‌తో నానా అవస్థలు పడుతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు కూర్చున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆయన ఏకంగా ఇయ్యాల ప్రెస్ మీటే పెట్టిండు.



**- బీఆర్ఎస్ నేత దూసరి శ్రీనివాస్ గౌడ్**

జనానికి నిత్యకృత్యమైంది. కాంగ్రెస్ తెచ్చిన 'ప్రజా పాలన'ల నీళ్ల కష్టాలు షరామామూలే అన్నట్టు తయారైంది పరిస్థితిపై 'ఇయ్యాల్టి'స్టోరి

### లో-ప్రెషర్ గోస.. కలుషిత నీళ్లతో హరిగోస..!

ఒక్కో బస్తీల ఒక్కో రకమైన తండ్లాట నడుస్తోంది. కొన్ని చోట్ల నల్లాలు వత్తే ఉన్నాయి కానీ.. తుమ్మితే ఊడిపోయే లో-ప్రెషర్‌తో వత్తున్నాయి. బస్తీలల్ల చూస్తే మురికి నీళ్లు, పురుగులు వచ్చే కలుషిత నీళ్లు సరఫరా అవుతున్నాయి. ఇవి తాగి రోగాల బారిన పడాలా? అని జనం బేజారవుతున్నారు. రోడ్ల మీద పైప్లైన్లు లీకై నీళ్లన్నీ డ్రైనేజీల పాలు అవుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. ప్రైవేట్ ట్యాంకర్లు అందామా అంటే.. వాళ్ల ధరలు ఆకాశన్నంటుతున్నాయి. పేదోళ్లు అంతంత పైసలు పెట్టి నీళ్లను ఎట్లా కొనుక్కోవాలని లబోదిబోమంటున్నారు.

### అంతా కొత్తోళ్లు వచ్చిండ్రు..

"రెండు నెలల కిందట పాత ఆఫీసర్లు బదిలీ అయిపోయిండ్రు. కొత్తగా వచ్చిన సార్లు ఎవరూ కూడా బస్తీల ముఖం చూసింది లేదు. ఏసీ గదుల కుర్చీలకు అతుక్కుపోయి కాలయాపన చేస్తున్నారు. కాలనీలు, బస్తీ జనం సమస్యలు చెప్పుకుందామని ఫోన్లు చేస్తే.. కనీసం ఫోన్లు కూడా ఎత్తడం లేదని జనం గుస్సా అయితున్నరు

### ఆఫీసు ముట్టడిస్తాం.. ఖబర్దార్!

అధికారులు ఇప్పటికైనా ఏసీ గదులకెళ్లి బయటకు వచ్చి, ప్రతి బస్తీ, కాలనీ తిరిగి నీళ్ల సమస్యలను పరిష్కరించాలని నాయకులు డిమాండ్ చేస్తున్నరు. విధుల్లో నిర్లక్ష్యం వీడకపోతే.. జలమండలి అధికారుల తీరును జనంతో కలిసి జలమండలి ఆఫీసును ముట్టడిస్తామని గట్టిగా చెప్తున్నరు. పాలకులు మారిన తమ బతుకులు మారలేదని, ఇప్పటికే రోడ్డెక్కాల్సిన పరిస్థితి తెచ్చిండ్రని అంబర్‌పేట బస్తీవాసులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



## పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలె

### - మాజీ కార్పొరేటర్ కాలేరు పద్మ

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్‌పేట, జూన్ 5:** పర్యావరణ పరిరక్షణలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని మాజీ కార్పొరేటర్ కాలేరు పద్మ కోరారు. ఇయ్యాల ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గోల్నాకలోని తులసీనగర్ కాలనీలో బీఆర్ఎస్ యూత్ లీడర్ కాలేరు మణికాంత్ తో కలిసి ఆమె మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో లోకల్ బీఆర్ఎస్ లీడర్లు ఉన్నారు.



## సహారా ఆధ్వర్యంలో పేద విద్యార్థుల 'రాష్ట్రపతి నిలయం' విద్యా విహార యాత్ర

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్‌పేట, జూన్ 5:** ప్రముఖ స్వచ్ఛంద సంస్థ సహారా సంస్థ ఆధ్వర్యంలో నిరుపేద పిల్లల కోసం నిర్వహించిన 'రాష్ట్రపతి నిలయం' విహార యాత్ర అత్యంత ఉత్సాహంగా, విజయవంతంగా ముగిసింది. ఈ విహార యాత్రలో భాగంగా పిల్లలకు రాష్ట్రపతి నిలయాన్ని ఉచితంగా సందర్శించే అరుదైన అవకాశం లభించింది. అక్కడ మూడు రోజుల పాటు నిర్వహించిన పర్యావరణ పరిరక్షణ శిబిరంలో పిల్లలు చురుగ్గా పాల్గొన్నారు. పర్యావరణ అవగాహనకు సంబంధించిన వివిధ రకాల కార్యక్రమాలు, వినుతమైన ఆటల్లో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన పెంచుకున్నారు. ఈ విద్యా విహార యాత్రను సహారా సంస్థ కార్యదర్శి రాధిక, అధ్యక్షులు బాలముకుంద్, ట్యూటర్ శ్వేత మరియు ఇంటర్న్ సంహిత గారలు దగ్గరుండి సమన్వయ కార్యక్రమం విజయవంతం చేశారు.



## వంజరి కులస్తులకు ఎస్టీ హోదా పునరుద్ధరించాలి

### అఖిల భారత వంజరి సేవా సంఘం

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్‌పేట, జూన్ 5:**
తెలంగాణలో వంజరి కులస్తులకు గతంలో ఉన్న ఎస్టీ (షెడ్యూల్డ్ ట్రైబ్) హోదాను పునరుద్ధరించాలని, తక్షణ ఉపశమనంగా వారిని డి.ఎన్.టి గా గుర్తించాలని, అలాగే కుల అభివృద్ధి కోసం ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని అఖిల భారత వంజరి సేవా సంఘం, తెలంగాణ వంజరి సేవా సంఘాలు డిమాండ్ చేశాయి. శుక్రవారం హైదరాబాద్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ.. 1978 వరకు ఎస్టీలుగా పరిగణించబడిన వంజరి కులస్తులను ఒక జీవో ద్వారా బీసీ-డి వర్గంలోకి మార్చడం వల్ల ఐదు దశాబ్దాలుగా తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కులగణనలో జరిగిన అన్యాయాన్ని సరిదిద్దాలని, ఆర్థికంగా వెనుకబడిన వంజరి కుటుంబాలను ఆదుకునేందుకు ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని కోరారు.

వంజరి కుల ఆరాధ్య సంత్ అయిన భగవాన్ బాబా పుణ్యతిథిని అధికారికంగా నిర్వహించాలని, అలాగే ప్రముఖ రాజకీయ నాయకుడు గోపీనాథ్ ముండేకు భారతరత్న ప్రకటించి ఆయన జయంతి, వర్ధంతులను అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 7న ఉప్పల్ బాగాయత్‌లో నిర్మించిన వంజరి కుల ఆత్మగౌరవ భవన ప్రారంభోత్సవానికి హాజరుకానున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్తో పాటు ఇతర ప్రజాప్రతినిధులు వంజరి కుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని సంఘ నాయకులు కోరారు. పదవీకాలం ముగిసినా ఇంకా పదవుల్లో కొనసాగుతున్న వ్యక్తుల ఆధిపత్యాన్ని నివారించేందుకు ప్రభుత్వం జోక్యం చేసుకుని సంఘానికి వెంటనే ఎన్నికలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు సాల్వేరు కృష్ణ, ఎదుగని శంకర్ నారాయణ, ఎరుగని హరినాథ్, ధాత్రికా కాశీనాథ్, యుగంధర్, కాలేరు సురేష్, ఎదుగని వెంకటేష్, శివప్రసాద్, రత్నం సంతోష్, అముద లక్ష్మణ్, మహదేవ్ ముండే తదితరులు పాల్గొన్నారు

## బగ్గీ ఖానాలో సీసీ రోడ్డు సమస్య పరిష్కారం..

### కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి. రామన్ గౌడ్

**ఇయ్యాల్టి న్యూస్, హిమాయత్ నగర్, జూన్ 5:**
హిమాయత్ నగర్ డివిజన్‌ని బగ్గి ఖానాలో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ రోడ్డు సమస్యపై స్థానిక నాయకులు, అధికారులు తక్షణమే స్పందించారు. బగ్గి ఖానాలో ఇటీవల నూతనంగా సివరేజ్ లైన్, నీటి పైప్లైన్ పనులు పూర్తి చేసి, సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. అయితే, ఈ పనుల్లో భాగంగా తమ ఇంటి వరకు సీసీ రోడ్డు రావడం లేదని స్థానికులు హిమాయత్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు. స్థానికుల విజ్ఞప్తిపై తక్షణమే స్పందించిన మహాలక్ష్మి రామన్ గౌడ్ సూచనల మేరకు.. ఈరోజు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జి.రామన్ గౌడ్ మున్సిపల్ అధికారులు మరియు కాంట్రాక్టర్లను వెంటబెట్టుకుని బగ్గి ఖానాలో క్షేత్రస్థాయిలో పర్యటించి. సమస్య ఉన్న ప్రాంతాన్ని స్వయంగా పరిశీలించి, స్థానికులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.

ఈ సమస్యపై జి. రామన్ గౌడ్ తక్షణమే ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. ఎమ్మెల్యే గారి సానుకూల స్పందనతో, అదనపు బడ్జెట్‌ను



అందించి మిగిలిన రోడ్డు పనిని కూడా పూర్తి చేస్తామని స్థానికులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బస్తీ సీనియర్ నాయకులు పూర్ణ చందర్, జోసఫ్, నదీమ్, కాంగ్రెస్ నాయకులు జైస్వాల్, అభిషేక్ తదితరులు ఉన్నారు

## డీజీపీ సీవీ ఆనంద్ సారు పుట్టినరోజు....

### శుభాకాంక్షలు తెలిపిన హోమ్ గార్డ్స్

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్‌పేట, జూన్ 5:**
రాష్ట్ర పోలీస్ డైరెక్టర్ జనరల్ సీవీ ఆనంద్ పుట్టినరోజు సందర్భంగా పలువురు ప్రముఖులు, శ్రేయోభిలాషులు, పోలీస్ శాఖ, సిబ్బంది పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలిపారు. విధి నిర్వహ ణలో నిజాయితీ, నిబద్ధతతో పనిచేస్తూ.. శాఖలోని ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయంగా నిలిచిన సీవీ ఆనంద్ భవిష్యత్తులో ఇలాంటి మరెన్నో జన్మదిన వేడుకలను వైభవంగా జరుపుకోవాలని, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర హోమ్ గార్డ్స్ తరపున ప్రస్తుతం ట్రాఫిక్ లో విధులు నిర్వహిస్తున్న నారాయణ రెడ్డి ..డీజీపీ సారును కలిసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు .ఆయనతో పాటు సిబ్బంది డీజీపీకి బోకెలు అందించి తమ అభిమానాన్ని చాటుకున్నారు.



## అంతర్జాతీయ తైక్వాండో ఛాంపియన్‌షిప్‌లో 'కవితా అకాడమీ' మరోసారి సత్తా..

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్‌పేట, జూన్ 5:**
థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్‌లో 12వ థాయ్‌లాండ్ ఇంటర్నేషనల్ తైక్వాండో ఛాంపియన్ షిప్ - 2026లో రామంతాపూర్‌కు చెందిన 'కవితా తైక్వాండో అకాడమీ' క్రీడాకారుల అద్భుత ప్రదర్శనతో అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటారు. ఇటీవల జరిగిన ఈ ప్రతిష్టాత్మక టోర్నమెంట్‌లో ప్రపంచవ్యాప్తంగా మొత్తం 28 దేశాలు పోటీపడగా, కవిత తైక్వాండో విద్యార్థులు రికార్డులు నమోదు చేశారు. అకాడమీ నుంచి బరిలోకి దిగిన 10 మంది సభ్యుల బృందం తమ అసాధారణ ప్రతిభతో ఏకంగా 16 పతకాలను కైవసం చేసుకుని దేశ కీర్తి పతాకాన్ని ఎగురవేశారు. ఈ టోర్నమెంట్‌లో నిర్వహించిన 'క్యోరుగి' (ఫైటింగ్) మరియు 'స్పీడ్ కికింగ్' విభాగాల్లో క్రీడాకారులు అద్భుతమైన పట్టుదల ప్రదర్శించి పథకాలు సాధించారు. అకాడమీ మేనేజర్ డాక్టర్ కవిత శ్రీకాంత్ గారి పర్యవేక్షణలో ఈ బృందం థాయ్‌లాండ్ వెళ్ళింది.




అంతర్జాతీయ వేదికపై 28 దేశాల గట్టి పోటీని తట్టుకుని, మన పిల్లలు 16 పతకాలతో పాటు 'బెస్ట్ టీమ్' అవార్డు సాధించడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. క్రీడాకారుల క్రమశిక్షణ, కఠోర శ్రమ వల్లే ఈ విజయం సాధ్యమైందని, భవిష్యత్తులో మరిన్ని అంతర్జాతీయ పతకాల కోసం ముందుకు సాగుతామని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు.

## గోల్నాక సరస్వతి శిశు మందిరంలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం.. మొక్కలు నాటిన బీజేపీ నేతలు

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్‌పేట, జూన్ 5:** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని బీజేపీ గోల్నాక డివిజన్ అధ్యక్షులు సుదగాని శ్రీధర్ గౌడ్ ఆధ్వర్యంలో హర్‌పెంట, నింబోలి అడ్డలోని 'సరస్వతి శిశు మందిరం' పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. పర్యావరణాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత అని, ప్రతి ఒక్కరూ నాటి వాటిని సంరక్షించాలని సుదగాని శ్రీధర్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కేసరి నర్సింగ్ రావు యాదవ్, కర్రి రవీందర్, ఎండీ సలీం, కె. కృష్ణ, డిఆర్ఎస్ నరేంద్ర, చంద్రకాంత్ యాదవ్, ఈశ్వర్, గాజుల గోపాల్, సునీల్, పి. మహేష్‌లతో పాటు శిశుమందిర్ ప్రధానోపాధ్యాయులు స్రవంతి, పాఠశాల ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.



# హైదరాబాద్‌లో ఎబోలా కలకలం.. రెండు అనుమానిత కేసులు!

## అప్రమత్తమైన వైద్య ఆరోగ్య శాఖ

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 5:** హైదరాబాద్‌లోని గాంధీ ఆస్పత్రిలో ఎబోలా వైరస్ అనుమానిత కేసుల సంఖ్య రెండుకు చేరుకోవడంతో వైద్య ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. మధ్య ఆఫ్రికా దేశాల్లో ఎబోలా వైరస్ వ్యాప్తి కొనసాగుతున్న నేపథ్యంలో విదేశాల నుంచి వచ్చే ప్రయాణికులపై ప్రత్యేక నిఘా కొనసాగిస్తుండగా, తాజాగా సూడాన్‌కు చెందిన మరో వ్యక్తిలో వైరస్‌కు సంబంధించిన లక్షణాలు కనిపించాయి. వైద్యులు తెలిపిన వివరాల ప్రకారం.. సూడాన్‌కు చెందిన మహమ్మద్ యగౌచ్ అహ్మద్ (36) ఇటీవల హైదరాబాద్‌కు చేరుకున్నాడు. శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌లో నిర్వహించిన సాధారణ వైద్య పరీక్షలు, స్క్రీనింగ్ సమయంలో అతడిలో ఎబోలా వైరస్‌కు సంబంధించిన అనుమానాస్పద లక్షణాలను అధికారులు గుర్తించారు. వెంటనే అతడిని గాంధీ ఆస్పత్రికి తరలించి ప్రత్యేక ఐసోలేషన్ వార్డులో ఉంచి చికిత్స అందిస్తున్నారు. అహ్మద్ నగరంలోని ఓ విద్యాసంస్థలో చదువుతున్నట్లు సమాచారం. అలాగే ఎబోలా లక్షణాలతో ఉన్న వ్యక్తితో సన్నిహితంగా ఉన్న మరో వ్యక్తిని కూడా ప్రత్యేక పర్యవేక్షణలో ఉంచి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం ఇద్దరికీ వైద్యుల పర్యవేక్షణలో చికిత్స కొనసాగుతోంది.




# మిర్యాలగూడలో తీవ్ర విషాదం..

## గ్యాస్ సిలిండర్ పేలి ముగ్గురు మృతి

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 5:** నల్గొండ జిల్లా మిర్యాలగూడలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. కలల్వాడలోని ఓ ఇంట్లో విద్యుదాఘాతం వల్ల మంటలు చెలరేగాయి. దీంతో అక్కడ ఉన్న వంట గ్యాస్ సిలిండర్ ఒక్కసారిగా పేలిపోయింది. ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు అక్కడికక్కడే సజీవ దహనమయ్యారు. స్థానికులు మంటలను ఆపేందుకు ప్రయత్నం చేసినా.. ఒక్కసారిగా మంటలు ఎగిసిపడడంతో.. ముగ్గురూ నిద్రలోనే తుదిశ్వాస విడిచారు.స్థానికులు తెలిపిన వివరాల



ఆధారంగా కలల్వాడలోని ఓ రేకుల ఇంట్లో వనం చంద్రకళ నివాసం ఉంటున్నారు. చంద్రకళ భర్త సైదులు నెల రోజుల క్రితమే అనారోగ్యంతో మృతి చెందారు. వీరికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పెద్ద కుమార్తె ధనమ్మ భర్త 10 సంవత్సరాల క్రితమే అనారోగ్యంతో మరణించారు. దీంతో ధనమ్మ తన కుమారుడు లక్ష్మణ్ (16), కుమార్తె ప్రణతి (14) తో కలిసి తల్లి వద్దనే ఉంటోంది. మూడు రోజుల క్రితమే ధనమ్మ ఇళ్లల్లో పనిచేసేందుకు పిల్లలను తల్లి వద్దనే ఉంచి పుణేకి వెళ్లింది. అయితే అంతలోనే గ్యాస్? సిలిండర్ పేలి ఇంట్లో నిద్రిస్తున్న ఆమె తల్లి, కుమారుడు, కుమార్తె మరణించారు. దీంతో ఆ ప్రాంతంలో విషాదఛాయలు అలముకున్నాయి.

# భూముల రేట్లు డబుల్.. ఇయ్యాల్టి నుంచే అమల్లోకి..

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 5:** తెలంగాణలో భూములు, ప్లాట్లు, అపార్ట్‌మెంట్ల కొనుగోలు, అమ్మకాలపై ప్రభావం చూపే కీలక నిర్ణయం అమల్లోకి వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం సవరించిన కొత్త మార్కెట్ విలువలు ఈ రోజు నుంచే అమలులోకి వచ్చాయి. ఇకపై రాష్ట్రంలోని 144 సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో జరిగే అన్ని రిజిస్ట్రేషన్లు కొత్త విలువల ఆధారంగానే నిర్వహించనున్నారు. ప్రభుత్వం వ్యవసాయ భూముల మార్కెట్ విలువలను 50 నుంచి 100 శాతం వరకు పెంచింది. ప్లాట్ల విలువల్లో కూడా భారీ మార్పులు చేసింది. అపార్ట్‌మెంట్లకు మాత్రం 10 నుంచి 20 శాతం వరకు మాత్రమే పెంపు ఇచ్చింది. బహిరంగ మార్కెట్ ధరలకు, ప్రభుత్వ మార్కెట్ విలువలకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని తగ్గించడమే ఈ నిర్ణయం వెనుక ప్రధాన ఉద్దేశంగా అధికారులు చెబుతున్నారు. రాష్ట్రంలో ఎకరాకు కనిష్ఠ మార్కెట్ విలువ గతంలో రూ.1.75 లక్షలు ఉండగా, ఇప్పుడు రూ.2.75 లక్షలకు పెరిగింది. గరిష్ఠ మార్కెట్ విలువ మాత్రం హైదరాబాద్ బేగంపేట ప్రాంతంలో ఎకరాకు రూ.35.29 కోట్లుగానే కొనసాగుతోంది. ఓఆర్ఆర్ పరిధిలోని అనేక ప్రాంతాల్లో భారీ పెంపులు చోటుచేసుకున్నాయి. భూముల విలువల పెంపులో కోకాపేట, కొంగరకలాన్, రాయదుర్గం, హఫీజ్‌పేట్, నాగోల్ వంటి ప్రాంతాలు ముందున్నాయి. కోకాపేటలో ఎకరా విలువ రూ.30 లక్షల నుంచి రూ.60 లక్షలకు పెరిగింది.

కొంగరకలాన్‌లో రూ.15 లక్షల నుంచి రూ.30 లక్షలకు, బుద్వేల్‌లో రూ.5.5 కోట్ల నుంచి రూ.8.25 కోట్లకు చేరింది. హఫీజ్‌పేట్‌లో రూ.11 కోట్ల నుంచి రూ.18 కోట్లకు, రాయదుర్గంలో రూ.9 కోట్ల నుంచి రూ.15 కోట్లకు, నాగోల్‌లో రూ.11 కోట్ల నుంచి రూ.20 కోట్లకు పెంపు లభించింది. జిల్లాల్లో కూడా భూముల మార్కెట్ విలువల్లో మార్పులు చేశారు. నల్గొండలో ఎకరా విలువ రూ.2.25 లక్షల నుంచి రూ.3.93 లక్షలకు పెరిగింది. మిర్యాలగూడలో రూ.4.5 లక్షల నుంచి రూ.6.75 లక్షలకు, కరీంనగర్ గ్రామీణ ప్రాంతాల్లో రూ.5.25 లక్షల నుంచి రూ.6.03 లక్షలకు చేరింది. నిజామాబాద్




గ్రామీణ ప్రాంతాల్లో రూ.78.40 లక్షల నుంచి రూ.90.16 లక్షలకు పెంపు నమోదైంది. ఇప్పటికే రిజిస్ట్రేషన్ కోసం స్లాట్ బుక్ చేసుకున్నవారికి కూడా కొత్త విలువలే వర్తిస్తాయి. అదనంగా చెల్లించాల్సిన మొత్తాన్ని భూ భారతి పోర్టల్ ద్వారా చెల్లించే అవకాశం కల్పించారు. ప్రజల సందేహాల నివృత్తి కోసం ప్రత్యేక హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయడంతో పాటు టోల్ ఫ్రీ నంబర్ 1800 599 4788, వాట్సాప్ నంబర్ 82476 19983లను అందుబాటులో ఉంచారు. కొత్త మార్కెట్ విలువల ప్రభావం రియల్ ఎస్టేట్ రంగంపై ఎలా ఉంటుందన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఒకవైపు ప్రభుత్వానికి రిజిస్ట్రేషన్ ఆదాయం పెరగనుండగా, మరోవైపు భూములు, ప్లాట్లు, ఫ్లాట్లు కొనుగోలు చేసే వారికి అదనపు భారం తప్పదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# గర్భిణి మృతి తర్వాత ఆసుపత్రిలో కలకలం..

## మృతదేహంపై ఉన్న 3 తులాల పుస్తెలతాడు మాయం!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 5:** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ




ఏరియా ఆసుపత్రిలో గర్భిణీ మృతదేహంపై ఉన్న పుస్తెలతాడు అదృశ్యమైన ఘటన కలకలం రేపింది. కుటుంబ సభ్యులు ఆసుపత్రి సిబ్బందిపై అనుమానాలు వ్యక్తం చేస్తూ ఆందోళనకు దిగడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.వలిగొండ మండలం వర్కట్ పల్లికి చెందిన దివ్యాంగురాలైన దాసరి సుస్మిత (36)కు నార్కట్ పల్లికి చెందిన నాగరాజుతో ఏడాది క్రితం వివాహమైంది. ఇద్దరూ వర్కెట్ పల్లిలో ఉంటున్నారు. సుస్మిత వేములకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏఎన్ఎంగా పనిచేస్తున్నారు. ప్రస్తుతం ఏడునెలల గర్భవతిగా ఉన్నారు.బుధవారం అర్ధరాత్రి తర్వాత అస్వస్థతకు గురికావడంతో 108 అంబులెన్స్‌లో భువనగిరి జనరల్ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు ఆమె అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. ఉదయం ఆస్పత్రి సిబ్బంది పోస్టు మార్టం కోసం మృతదేహాన్ని మార్చురీ వద్దకు తరలించారు. అయితే ఆమె మెడలో ఉన్న మూడు తులాల బంగారు పుస్తెలతాడు లేకపోవడంతో బంధువులు ఆందోళనకు గురయ్యారు. ఆసుపత్రి సిబ్బందిని అడిగినా తమకు తెలియదనీ బదులిచ్చారు. దీంతో సుస్మిత బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# భర్తపై 23 ఏళ్ల న్యాయపోరాటం..

## చివరకు రూ.85 కోట్లు గెలుచుకున్న భారత సంతతికి చెందిన మహిళ

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 5:** బ్రిటన్‌లో 23 ఏళ్లుగా కొనసాగిన విడాకుల కేసులో భారత సంతతికి చెందిన మహిళకు భారీ విజయం లభించింది. కోర్టు ఆమెకు 6.6 మిలియన్ పౌండ్లు (సుమారు రూ.85 కోట్లు) చెల్లించాలని తీర్పు ఇవ్వడంతో, యూకే న్యాయ చరిత్రలో అత్యంత సుదీర్ఘ విడాకుల కేసుల్లో ఒకటిగా నిలిచిన ఈ వివాదానికి ముగింపు లభించింది.వర్షా గోహిల్ అనే మహిళ 2002లో తన భర్త భద్రేష్ గోహిల్‌పై విడాకుల కోసం దరఖాస్తు చేశారు. భర్త వివాహేతర సంబంధాలు, అనుచిత ప్రవర్తన కారణంగా ఆమె ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆ సమయంలో ఇరు పక్షాలు ఒక ఆర్థిక ఒప్పందానికి వచ్చాయి. దాని ప్రకారం వర్షా గోహిల్‌కు 2.7 లక్షల పౌండ్లు (సుమారు రూ.3.5 కోట్లు), కుటుంబానికి చెందిన కారును ఇచ్చారు. అయితే తన భర్త ఆస్తుల వివరాలను పూర్తిగా వెల్లడించలేదనే అనుమానం ఆమెకు అప్పటి నుంచే ఉండేది. కొన్ని సంవత్సరాల తర్వాత భద్రేష్



గోహిల్ భారీ మనీలాండరింగ్ కేసులో చిక్కుకున్నారు. నైజీరియాకు చెందిన మాజీ గవర్నర్ జేమ్స్ ఇబోరి అనుచరులతో సంబంధాలున్న ఆర్థిక అక్రమాల్లో ఆయన పాత్ర ఉందని అధికారులు గుర్తించారు. దర్యాప్తులో భద్రేష్ గోహిల్ విదేశీ కంపెనీలు, ఇతర మార్గాల ద్వారా కోట్లాది పౌండ్ల ఆస్తులను దాచిపెట్టినట్లు బయటపడింది. అనంతరం మనీలాండరింగ్, ఫోర్జరీ, మోసపూరిత కుట్ర కేసుల్లో దోషిగా తేలడంతో ఆయనకు 10 ఏళ్ల జైలు శిక్ష విధించారు. తాజాగా హైకోర్టు విచారణలో భద్రేష్ గోహిల్‌కు చెందిన కొన్ని ఆస్తులు చట్టబద్ధమైనవేనని గుర్తించింది. వాటిలో వర్షా గోహిల్‌కు హక్కు ఉందని నిర్ణయిస్తూ 6.6 మిలియన్ పౌండ్లు (సుమారు రూ.85 కోట్లు) చెల్లించాలని ఆదేశించింది. భద్రేష్ గోహిల్ ప్రవర్తనను కోర్టు తీవ్రంగా విమర్శిస్తూ, ఆయనను "పూర్తిగా నిజాయితీ లేని వ్యక్తి"గా అభివర్ణించింది. అనంతరం యూకే అప్పీల్ కోర్టు కూడా ఇకపై ఎలాంటి అప్పీల్స్‌కు అవకాశం లేదని స్పష్టం చేయడంతో 23 ఏళ్ల న్యాయపోరాటానికి తెరపడింది.

# ప్రభుత్వ వైద్యుల ఆందోళన బాట..

## రాష్ట్రవ్యాప్తంగా ఓపీ సేవలు బంద్

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 5:** రాష్ట్రంలో ప్రభుత్వ వైద్యుల బదిలీల వ్యవహారం తీవ్ర రూపం దాల్చింది. బదిలీల్లో జీవో నెం.38 నిబంధనలను పూర్తిస్థాయిలో అమలు చేయాలంటూ తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం విధించిన గడువుపై ప్రభుత్వం స్పందించకపోవడంతో వైద్యులు తీవ్ర నిర్ణయం తీసుకున్నారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంలో ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఇవాళ ఉదయం నుంచి రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు విధులను బహిష్కరించి సమ్మెకు దిగారు.వైద్యుల ఆకస్మిక సమ్మె కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఉస్మానియా , గాంధీ వంటి ప్రధాన ఆసుపత్రులతో పాటు అన్ని జిల్లా, ఏరియా ఆసుపత్రుల్లో వైద్య సేవలు పూర్తిగా స్తంభించిపోయాయి. ముఖ్యంగా ఆసుపత్రుల్లో అత్యంత కీలకమైన ఔట్




పేషెంట్ సేవలను వైద్యులు పూర్తిగా నిలిపివేశారు. ఉదయం నుంచే చికిత్స కోసం ఆసుపత్రులకు క్యూ కట్టిన వేలాది మంది పేద రోగులు, మహిళలు, వృద్ధులు ఓపీ స్లిప్పులు దొరక్క తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అయితే, మానవీయ కోణంలో కేవలం అత్యవసర సేవలను మాత్రమే మినహాయించామని, మరే ఇతర సాధారణ సేవలు అందించేది లేదని వైద్యులు స్పష్టం చేశారు. ఆసుపత్రుల ప్రధాన ద్వారాల వద్ద బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా వైద్యులు పెద్ద పెట్టున నిరసనలు తెలుపుతున్నారు.

# వడ్డీ రేట్లపై ఆర్‌బీఐ కీలక ప్రకటన...

## రెపో రేటును 5.25 శాతం వద్ద యథాతథం

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 5:** భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) ద్రవ్య పరపతి విధాన కమిటీ (ఎంపీసీ) కీలక నిర్ణయం తీసుకుంది. మార్కెట్ వర్గాల అంచనాలకు అనుగుణంగానే పాలసీ రెపో రేటును 5.25 శాతం వద్ద యథాతథంగా కొనసాగించాలని ఏకగ్రీవంగా నిర్ణయించింది. 2026–27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి జూన్ 3 నుంచి 5 వరకు మూడు రోజుల పాటు జరిగిన సమావేశం అనంతరం ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా ఈ నిర్ణయాలను శుక్రవారం ప్రకటించారు.ఈ నిర్ణయంతో స్టాండింగ్ డిపాజిట్ ఫెసిలిటీ (ఎస్‌డీఎఫ్) రేటు 5 శాతం, మార్జినల్ స్టాండింగ్ ఫెసిలిటీ





(ఎంఎస్ఎఫ్) రేటు, బ్యాంక్ రేటు 5.5 శాతంగా కొనసాగుతాయి. దేశ ఆర్థిక వ్యవస్థలోని తాజా పరిస్థితులు, భవిష్యత్ అంచనాలను క్షుణ్ణంగా సమీక్షించిన తర్వాతే కమిటీ ఈ నిర్ణయం తీసుకుందని గవర్నర్ వివరించారు.

సంవత్సరానికి (ఎఫ్‌వై27) జీడీపీ వృద్ధి అంచనాను తగ్గించింది. గతంలో 6.9 శాతంగా అంచనా వేయగా, దానిని ఇప్పుడు 6.6 శాతానికి సవరించింది. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న అనిశ్చితి, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, సరఫరా గొలుసులో అంతరాయాలు, పెరుగుతున్న ఇంధన ధరల ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది.భారత ఆర్థిక వ్యవస్థ స్థితిస్థాపకంగా ఉందని, ప్రైవేట్ వినియోగం వృద్ధికి మద్దతుగా ఉందని గవర్నర్ విశ్వాసం వ్యక్తం చేశారు. అంతర్జాతీయంగా సవాళ్లు ఉన్నప్పటికీ సేవల ఎగుమతులు బలంగా ఉంటాయని, వస్తు ఎగుమతులు కూడా వృద్ధిని నమోదు చేస్తున్నాయని అన్నారు. అయితే, పెరుగుతున్న వ్యయాల ఒత్తిడి వివిధ రంగాలపై ప్రభావం చూపుతోందని అంగీకరించారు.

# డీకే శివకుమార్‌కు షాక్.. శాఖ నచ్చలేదని మంత్రి రాజీనామా

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 5:** ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ ప్రమాణ స్వీకారం చేసి మంత్రిమండలి ఏర్పడిన కొన్నిరోజులకే కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వంలో తీవ్ర అసమ్మతి జ్వాలలు వ్యక్తమవుతున్నాయి. ఆశించిన మంత్రిత్వ శాఖ దక్కలేదనే అసంతృప్తితో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, మంత్రి రామలింగారెడ్డి తన పదవికి రాజీనామా చేశారు. అత్యంత ప్రతిష్ఠాత్మకమైన 'బెంగళూరు నగరాభివృద్ధి' శాఖను కేటాయించకపోవడమే ఆయన కఠిన నిర్ణయానికి కారణమని సమాచారం. కెమెరాల ముందే తన రాజీనామా లేఖపై సంతకం చేసిన ఆయన.. దాన్ని విలేకరులకు చూపిస్తూ తన అసంతృప్తిని పంచుకున్నారు.



ముఖ్యమంత్రి అయిన తర్వాత బెంగళూరు అభివృద్ధి శాఖను తనకు అప్పగిస్తానని డీకే శివకుమార్ గతంలో ఇంటికి వచ్చి మరీ మాటిచ్చారని రామలింగారెడ్డి మీడియా ముందు చెప్పారు. ప్రమాణ స్వీకారానికి ముందు రోజు కూడా డీకేఎస్‌ను కలిసినప్పుడు ఇదే శాఖ ఇస్తామని హామీ ఇచ్చారని, కానీ ఇప్పుడు మాట తప్పారని ఆరోపించారు.

తనకు జరిగిన ఈ అవమానంతో నిరాశకు గురయ్యానని, అందుకే మంత్రి పదవిని వదులుకుంటున్నట్లు స్పష్టం చేశారు.

అయితే తాను కేవలం మంత్రి పదవికి మాత్రమే రాజీనామా చేస్తున్నానని, కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ ఎమ్మెల్యేగా కొనసాగుతానని స్పష్టం చేశారు. ఈ విషయంలో తనకు సిద్ధరామయ్యపై గానీ, శివకుమార్‌పై గానీ ఎలాంటి వ్యక్తిగత కోపం లేదన్నారు.

# బీజేపీకి అన్నామలై రాజీనామా..

## ఆమోదించిన అధిష్ఠానం

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 5:** కొన్ని రోజులుగా జరుగుతున్న ప్రచారానికి తెరదించుతూ తమిళనాడు బీజేపీ మాజీ అధ్యక్షుడు కె.అన్నామలై ఆ పార్టీకి రాజీనామా చేశారు. ఢిల్లీలో బీజేపీ జాతీయాధ్యక్షుడు నితిన్ నబీన్‌ను కలిసి ఆయన తన రాజీనామా లేఖను సమర్పించారు. అధిష్ఠానం దాన్ని ఆమోదించింది. అన్నామలై పార్టీలోనే కొనసాగేలా చూసేందుకు బీజేపీ అగ్రనాయకత్వం చివరి నిమిషం వరకు యత్నించింది. అయినప్పటికీ ఆయన మాత్రం తన నిర్ణయానికే మొగ్గు చూపారు. తమిళనాడులో సొంతంగా బలాన్ని పెంచుకోకుండా ఏఐఏడీఎంకేతో పొత్తు పెట్టుకోవాలనే కేంద్ర నాయకత్వ వ్యూహాలపై అన్నామలై తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే ఆయన త్వరలోనే



'తమిళ్ ఫస్ట్' అనే నినాదంతో ఓ సరికొత్త ప్రాంతీయ పార్టీని పెట్టబోతున్నట్లు సన్నిహిత వర్గాలు చెబున్నాయి. మాజీ ఐపీఎస్ అధికారి అయిన అన్నామలై నిష్క్రమణ తమిళనాడులో బీజేపీకి పెద్ద ఎదురుదెబ్బగా మారనుంది.




# భారత్‌తో ట్రేడ్ డీల్‌పై ట్రంప్ కీలక ప్రకటన

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 5:** భారత్‌తో ట్రేడ్ డీల్ పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. రెండు దేశాల మధ్య వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరుగుతున్న వేళ ట్రంప్ మీడియా అడిగిన ప్రశ్నలపై స్పందించారు. భారత్, అమెరికా దేశాల మధ్య త్వరలో ట్రేడ్ డీల్ కుదురుతుందన్నారు. భారత్ పై టారిఫ్స్ విధించడం తప్పేమీ కాదన్నారు. ఏళ్లుగా అమెరికా విధానాలను అవకాశంగా తీసుకుని భారత్ భారీగా సుంకాలు విధించిందని కానీ తాము అలా విధించలేదని చెప్పారు. ప్రధాని మోడీ తమకు మంచి మిత్రుడు అని, ఆయన అంటే చాలా ఇష్టం అని పేర్కొన్నారు. మోడీతో తమకు సఖ్యత ఉందని, భారత్ అమెరికా మధ్య ట్రేడ్ డీల్ కుదురుతుందని ఆశించారు. ఇక భారత్ లో అమెరికా ప్రతినిధుల బృందం నాలుగు రోజుల పాటు వాణిజ్య చర్చలు జరిపింది. అమెరికా ప్రతినిధుల బృందం చర్చల అనంతరం ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి.

# మార్కెట్లపై అమ్మకాల ఒత్తిడి..

## నష్టాల్లో స్టాక్ మార్కెట్

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 5:** దేశీయ స్టాక్ మార్కెట్లు ఈ రోజు శుక్రవారం నష్టాలతో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన మిశ్రమ సంకేతాలు, భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాల ప్రభావంతో రోజంతా సూచీలు



ఒడిదొడుకులకు లోనయ్యాయి. చివరికి కీలక సూచీలు స్వల్ప నష్టాలతో ముగిశాయి.బీఎస్ఈ సెన్సెక్స్ 116 పాయింట్లు కోల్పోయి 74,243 వద్ద ముగిసింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 49 పాయింట్లు నష్టపోయి 23,366 స్థాయికి చేరింది. ఐటీ, మెటల్ రంగాలకు చెందిన షేర్లలో అమ్మకాల ఒత్తిడి కనిపించడంతో మార్కెట్లపై ప్రతికూల ప్రభావం పడింది. మరోవైపు అమెరికా డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 94.94 వద్ద కొనసాగింది. ఆర్‌బీఐ విధాన నిర్ణయాలు, అంతర్జాతీయ ఆర్థిక పరిణామాలు, విదేశీ పెట్టుబడిదారుల కదలికలు మార్కెట్ ధోరణిని ప్రభావితం చేసినట్లు విశ్లేషకులు పేర్కొన్నారు.

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/
జనరల్ న్యూస్ | చూసి మూర్వాలే | శుక్రవారం, జూన్ 5, 2026



# బద్మాష్ గాడు...లంచం ఇవ్వలేదని బాలికకు సర్జరీ చేసిన కాలు విరగ్గొట్టిన ప్రభుత్వ డాక్టర్ గాడు..!




**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 5:** ఉత్తరప్రదేశ్‌లోని ముజఫర్‌నగర్‌లో మానవత్వాన్ని మంటగలిపే ఘోర ఘటన వెలుగులోకి వచ్చింది. లంచం డబ్బులు పూర్తిగా ఇవ్వలేదన్న కోపంతో ఒక ప్రభుత్వ వైద్యుడు, 14 ఏళ్ల మానసిక వికలాంగ బాలికలకు సర్జరీ చేసి అతికించిన కాలి ఎముకను మళ్లీ విరగ్గొట్టాడు. లంచం డిమాండ్: రేష్మ అనే నిరుపేద మహిళ తన 14 ఏళ్ల కుమార్తె కాలు విరిగితే ముజఫర్‌నగర్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. సర్జరీ కోసం అక్కడి సిబ్బంది రూ. 25 వేలు లంచం డిమాండ్ చేశారు. అధికారుల ఆదేశాలు: అంత డబ్బు లేకపోవడంతో ఆమె జిల్లా మెజిస్ట్రేట్‌ను ఆశ్రయించగా, ఉచితంగా వైద్యం అందించారు. అయినప్పటికీ వినని సిబ్బంది ఒత్తిడి చేయడంతో, ఆమె అప్పు చేసి రూ. 8 వేలు లంచం ఇచ్చారు. డాక్టర్ చతుర్వేది బాలికకు సర్జరీ పూర్తి చేసి, తదుపరి చెకప్‌కు వచ్చినప్పుడు మిగిలిన లంచం డబ్బులు తేవాలన్నాడు. కొద్దిరోజుల తర్వాత చెకప్ కోసం వెళ్లినప్పుడు రేష్మ మిగిలిన డబ్బులు తీసుకురాలేకపోయింది. ఆగ్రహం చెందిన డాక్టర్ చతుర్వేది, బాలికను పరీక్షిస్తాననే నెపంతో ఆమె ఎడమకాలిని గట్టిగా మెలిపెట్టి, అంతకుముందు అతికిన ఎముకను ఉద్దేశపూర్వకంగా మళ్లీ నడక విరగ్గొట్టాడు. ఎక్స్-రేలో నిజం వెలుగులోకి: ఇంటికెళ్లాక బాలిక నొప్పితో విలవిల్లాడడంతో తల్లి ప్రైవేట్ ఆసుపత్రిలో ఎక్స్-రే తీయగా ఈ దారుణం బయట పడింది. బాధిత కుటుంబ సభ్యులు, స్థానికులు ఆసుపత్రి ముందు తీవ్ర ఆందోళనకు దిగారు. ఈ అమానుష ఘటనపై ముజఫర్‌నగర్ చీఫ్ మెడికల్ ఆఫీసర్, వైద్యుడిపై తక్షణ విచారణపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.






# ఆ సినిమా నాకు చాలా స్పెషల్..

## దానివల్లే ఎనలేని గుర్తింపు వచ్చింది: దుషారా విజయన్


**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 5:** కోలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ బ్యూటీ దుషారా విజయన్ ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో సౌత్ ఇండస్ట్రీలో దూసుకుపోతోంది. ఇటీవల 'వీర ధీర సూరన్' సినిమాతో ప్రేక్షకులను అలరించిన ఈ భామ, ఇప్పుడు 'ఎక్జామ్' అనే వెబ్ సిరీస్ డిజిటల్ ప్రపంచంలోకి కూడా అడుగుపెట్టింది. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న దుషారా ఈ సినిమా విశేషాలు పంచుకుంది. మలయాళ చిత్ర పరిశ్రమ తనను ఎంతగానో ఆకట్టుకుందని దుషారా తెలిపింది. అక్కడి వాతావరణం చాలా సరళంగా ఉంటుందని పేర్కొంది. ప్రస్తుతానికి తనకు మలయాళ భాష అర్థమవుతుందని, కానీ అనర్గళంగా మాట్లాడటానికి కొంత సమయం పడుతుందని చెప్పింది. అలాగే తన కెరీర్‌లో 'సర్పత్త పరంబరై' సినిమా అత్యంత ముఖ్యమైనదని దుషారా గుర్తుచేసుకుంది.



# 'పెద్ది'మూవీకి ఎదురుదెబ్బ..

## ఆన్‌లైన్‌లో హైక్వాలిటీ ప్రింట్ ప్రత్యక్షం

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 5:**
గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా భారీ అంచనాలతో థియేటర్లలోకి వచ్చిన 'పెద్ది'మూవీ మిక్స్‌డ్ టాక్‌తో వసూళ్ల ప్రభంజనం సృష్టిస్తోంది. ఈ క్రమంలోనే విడుదలైన రెండో రోజే ఈ సినిమాను సైతం పైరసీ భూతం వదల్లేదు. అయితే,




సాధారణంగా సినిమాలు విడుదలైన కొత్తలో క్యామ్ రికార్డింగ్ ద్వారా వస్తుంటాయి. కానీ 'పెద్ది' సినిమాకు సంబంధించి ఆన్‌లైన్‌లో ఏకంగా హైక్వాలిటీ ప్రింట్లు అందుబాటులోకి రావడం చిత్ర పరిశ్రమను సైతం విస్మయానికి గురిచేస్తోంది. దీంతో ఈ చిత్రం డిజిటల్ వసూళ్లపై ఎక్కడ ప్రభావం పడుతుందోనని మెగా అభిమానులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

పైరసీ లింకులు సోషల్ మీడియాలో విచ్చలవిడిగా షేర్ అవుతుండటాన్ని గమనించిన మెగా ఫ్యాన్స్ వెంటనే అప్రమత్తమయ్యారు. ఆయా పైరసీ లింకులను వెంటనే ఇంటర్నెట్ నుంచి తొలగించేలా యాంటీ పైరసీ విభాగానికి సమాచారం ఇస్తున్నారు. అంతేకాకుండా, అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందిన ఈ చిత్రం లింకులను లీక్ చేసి, పైరసీకి పాల్పడిన నిందితులపై సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని మూవీ టీమ్, పోలీసు యంత్రాంగాన్ని సోషల్ మీడియా వేదికగా కోరుతున్నారు.

# గ్లామర్ బొమ్మగా 'పెద్ది'లో జాన్వీ..

## కెమెరా యాంగిల్స్‌పై ట్రోల్స్..!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 5:** రామ్ చరణ్ హీరోగా, బుచ్చిబాబు సన దర్శకత్వంలో భారీ అంచనాల మధ్య విడుదలైన 'పెద్ద' చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లతో దూసుకుపోతున్నప్పటికీ, సోషల్ మీడియాలో మాత్రం ఒక అంశంపై తీవ్ర విమర్శలు ఎదుర్కొంటోంది. ఈ సినిమాలో హీరోయిన్ జాన్వీ కపూర్ (అచ్చియమ్మ) పాత్రను కేవలం 'గ్లామర్ బొమ్మ'గా చూపించారంటూ నెటిజన్లు చిత్రబృందంపై మండిపడుతున్నారు. సినిమా చూసిన ప్రేక్షకులు సోషల్ మీడియా వేదికగా తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. హీరోయిన్ పాత్రకు మాత్రం ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వలేదని నెటిజన్లు ఆరోపిస్తున్నారు. కేవలం పురుషుల కోరికలను సంతృప్తి పరిచే గ్లామర్ పాత్రగా మాత్రమే ఆమెను పరిమితం చేశారని, కెమెరా యాంగిల్స్ కూడా చాలా అసభ్యకరంగా ఉన్నాయని నెటిజన్లు తీవ్రంగా విమర్శిస్తున్నారు.

# ఆ సినిమా చేయడానికి కారణం ఒక్క ఫోటోనే..

## ఆసక్తికర విషయాలు చెప్పిన ప్రియమణి




**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 5:** సీనియర్ నటి ప్రియమణి ఇప్పటివరకు తెలుగుతో పాటు పలు భాషా చిత్రాల్లో నటించి, ఇండియా వ్యాప్తంగా మంచి గుర్తింపును సంపాదించుకుంది. కొంతకాలం క్రితం ఆమె విక్టరీ వెంకటేష్ హీరోగా, శ్రీకాంత్ అడ్డాల దర్శకత్వంలో రూపొందిన 'నారప్ప' చిత్రంలో హీరోయిన్‌గా నటించింది. సురేష్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సురేష్ బాబు నిర్మించిన ఈ చిత్రం నేరుగా ఓటీటీలో విడుదలై మంచి ప్రేక్షకాదరణ పొందింది. తాజాగా ప్రియమణి ఓ ఇంటర్వ్యూలో ఈ సినిమా గురించి కొన్ని ఆసక్తికరమైన విషయాలను వెల్లడించింది. ఆమె మాట్లాడుతూ... చాలా కాలం క్రితం రామానాయుడు స్టూడియోలో షూటింగ్ జరుగుతున్న సమయంలో అక్కడ కొంతమంది నటీమణుల ఫోటోలను చూశానని, అప్పట్లో వాటి గురించి తనకు పెద్దగా తెలియదని చెప్పింది. తర్వాత అవి సురేష్ ప్రొడక్షన్స్ బ్యానర్‌లో నటించిన హీరోయిన్ల ఫోటోలు అని తెలిసిందని తెలిపింది. దాంతో అక్కడ తన ఫోటో కూడా ఉండాలని అప్పుడే అనుకున్నానని పేర్కొంది.

# ఫోన్‌లో మునిగిపోయింది..

## తెరిచి ఉన్న మ్యాన్‌హోల్‌లో తేలింది..!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 5:** ఈ రోజుల్లో స్మార్ట్‌ఫోన్ మన జీవితంలో ఒక ముఖ్యమైన భాగంగా మారిపోయింది. అయితే అదే స్మార్ట్‌ఫోన్ పట్ల అప్రమత్తంగా ఉండకపోతే ప్రాణాలకే ప్రమాదంగా మారుతుందని నిపుణులు హెచ్చరిస్తూనే ఉంటారు. తాజాగా ఇందుకు సంబంధించిన ఒక మైండ్ బ్లోయింగ్ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మొబైల్ ఫోన్ చూస్తూ రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న ఒక మహిళ, ప్రమాదవశాత్తు



తెరిచి ఉన్న ఒక పెద్ద మ్యాన్‌హోల్‌లో పడిపోయింది. ప్రతిరోజూ సోషల్ మీడియాలో ఎన్నో వీడియోలు వైరల్ అవుతుంటాయి. కొన్ని వీడియోలు వినోదాన్ని పంచుతాయి, కొన్ని ఆశ్చర్యపరుస్తాయి, మరికొన్ని చూసిన తర్వాత కొన్ని క్షణాల పాటు మనం నిశ్చేష్టులమైపోతాం. ప్రస్తుతం అలాంటి ఒక షాకింగ్ వీడియో ఇంటర్నెట్‌లో వైరల్ అవుతోంది. ఈ వీడియోలో ఒక యువతికి జరిగిన ఘటనను చూసి చాలా మంది షాక్‌కు గురయ్యారు. స్మార్ట్‌ఫోన్ చూస్తూ నడవడం ఎంత ప్రమాదకరమో హెచ్చరించే షాకింగ్ వీడియో ఇది. అసలేం జరిగిందంటే?..వైరల్ అవుతున్న సీసీటీవీ ఫుటేజ్ ప్రకారం.. ఒక మహిళ చేతిలో మొబైల్ ఫోన్ పట్టుకుని, దాని స్క్రీన్ వైపే చూస్తూ రోడ్డు పక్కన నడుచుకుంటూ వస్తోంది. ఆమె దృష్టి పూర్తిగా ఫోన్ పైనే ఉండటంతో చుట్టుపక్కల ఏం జరుగుతుందో గమనించే స్థితిలో లేదు. సరిగ్గా అదే సమయంలో రోడ్డుపై ఒక చోట డ్రైనేజీ మ్యాన్‌హోల్ మూత తీసి ఉంది. దురదృష్టవశాత్తు ఆ మహిళ ఆ గుంతను గమనించకుండా నేరుగా వెళ్లి అందులో పడిపోయింది. ఆమె ఒక్కసారిగా మ్యాన్‌హోల్‌లోకి అదృశ్యమవ్వడం చూస్తే ఎవరికైనా ఒళ్లు గగుర్పొడవడం ఖాయం.

# అర్ధరాత్రి లిఫ్ట్ అడిగిన యువతి.. కట్‌చేస్తే మైండ్ బ్లాంక్ అయ్యే ట్విస్ట్..?

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 5:** రాత్రి వేళ రోడ్డు పక్కన ఒంటరిగా నిలబడి ఓ అమ్మాయి సాయం అడిగితే ఎవరైనా ఏం చేస్తారు? మానవత్వంతో బండి ఆపి లిఫ్ట్ ఇస్తారు. కానీ, ఈ వైరల్ వీడియో చూశాక ఎవరికైనా సాయం చేయాలంటేనే వణికిపోతారు. నమ్మకంతో లిఫ్ట్ ఇస్తే.. ఏకంగా ఫోన్ కొట్టేసి, ఎదురు తిరిగిన ఒక యువతి ఉదంతం ఇప్పుడు సోషల్ మీడియాను కుదిపేస్తోంది. రాజస్థాన్ రాజధాని జైపూర్‌లో



జరిగినట్లు చెబుతున్న ఒక సంచలన వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో హల్చల్ చేస్తోంది. అర్ధరాత్రి వేళ ఓ యువకుడు బైక్‌పై వెళ్తుండగా, ఒక యువతి సాయం కావాలంటూ లిఫ్ట్ అడిగింది. నడిరోడ్డుపై ఒంటరిగా ఉందని జాలిపడి ఆ యువకుడు ఆమెను తన వాహనంపై ఎక్కించుకున్నాడు. కానీ, కొద్దిసేపటికే ఆ యువతి అసలు రంగు బయటపడింది. సాయం చేసిన వ్యక్తి ఫోన్‌ను ఆమె అత్యంత చాకచక్యంగా దొంగిలించింది. యువకుడు తన ఫోన్ పోయిందని గమనించి, వెంటనే అప్రమత్తమై ఆమెను పట్టుకున్నాడు. దీంతో నడిరోడ్డుపై పెద్ద హైడ్రామా నడిచింది. వైరల్ అవుతున్న వీడియోలో.. ఆ యువకుడు సదరు యువతి చేతిని గట్టిగా పట్టుకుని, "చూడండి, ఈమె నా దగ్గర లిఫ్ట్ అడిగి నా ఫోన్ దొంగిలించింది" అంటూ చుట్టుపక్కల వారికి చూపిస్తున్నాడు. మరో చేత్తో తన దొంగిలించబడిన ఫోన్‌ను పట్టుకుని కనిపిస్తున్నాడు. అయితే, సదరు యువతి మాత్రం తన ముఖాన్ని కెమెరాకు కనిపించకుండా దాచుకోవడానికి తీవ్రంగా ప్రయత్నించడం వీడియోలో స్పష్టంగా కనిపిస్తోంది. తప్పుచేసి దొరికిపోయినా ఆ యువతిలో ఏమాత్రం పశ్చాత్తాపం కనిపించలేదు సరే కదా.. పైగా ఆ యువకుడిపైనే ఎదురుదాడికి దిగింది. దొంగతనం బయటపడటంతో చుట్టుపక్కల జనాలు గుమిగూడారు. ఆ సమయంలో ఆమె సదరు యువకుడిని అసభ్య పదజాలంతో దూషించడమే కాకుండా, తనతో అసభ్యంగా ప్రవర్తించాడంటూ గట్టిగా కేకలు వేస్తూ నిందలు వేయడం ప్రారంభించింది. "ఇంత తప్పు చేసి కూడా నన్నే తిడుతోంది.. నాపైనే తప్పుడు ఆరోపణలు చేస్తోంది" అని ఆ యువకుడు ఆవేదన వ్యక్తం చేయడం వీడియోలో వినబడుతోంది. కాసేపటి తర్వాత అక్కడి గందరగోళం మధ్య యువకుడు ఆమె చేతిని వదిలేయడంతో, ఆమె అక్కడి నుంచి చకచకా జారుకుంది. ఒకవేళ ఆ యువకుడి దగ్గర వీడియో సాక్ష్యం లేకపోయి ఉంటే, అక్కడ ఉన్న జనం ఆ అమ్మాయి మాటలు నమ్మి అతనిపై దాడి చేసేవారేమోనని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు.

# కట్టేసిన కుక్కకే దమ్కీ ఇచ్చిన ఫాల్తూగాడు. సీన్ కట్‌చేస్తే ..?



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 5:** నెరవేరని స్వార్థం, మూగజీవాలపై చూపే క్రూరత్వం ఒక్కోసారి మనిషికే శాపంగా మారుతుంటాయి. మనదేశంలో ఒక వింత సంఘటనకు సంబంధించిన వీడియో ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో విపరీతంగా వైరల్ అవుతోంది. ఒక పెంపుడు కుక్కకు హాని చేయాలని చూసిన వ్యక్తికి, ఊహించని రీతిలో బుద్ధి చెప్పిన సీన్ చూసి నెటిజన్లు ఆశ్చర్యపోతున్నారు. అయితే, ఆ కుక్కను కొట్టడానికి సదరు వ్యక్తి ప్రయత్నించిన మరుక్షణమే ఊహించని షాక్ తగిలింది. అప్పటి వరకు కట్టేసి ఉన్న కుక్క.. ఒక్కసారిగా చైన్ తెంచుకుని ఆ వ్యక్తివైపు దూసుకెళ్లింది. ఇంకేముంది లగెత్తురా మావా అంటూ కిందపడుతూ, మీదపడుతూ పరిగెత్తడం స్టార్ట్ చేశాడు. ఈ క్రమంలో అనేకసార్లు కిందపడ్డాడు. తాను అనుకున్న పని చేయకపోగా, స్వయంగా తనే తీవ్రమైన గాయాలపాలై విలవిలల్లాడి పోయాడు. 'మనం ఏది ఇస్తే.. సమాజం మనకు దాన్నే తిరిగి ఇస్తుంది' అనేదానికి ఈ సంఘటన ఒక నిదర్శనంగా నిలిచింది.



# బాక్సాఫీస్ ఛాంపియన్..

## థియేటర్లలో పెద్ది ఊచకోత.. ఫస్ట్ డే కలెక్షన్స్ ఎంతంటే..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 5:**
గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా, 'ఉప్పెన' ఫేమ్ బుచ్చిబాబు సన దర్శకత్వంలో రూపుదిద్దుకున్న భారీ బడ్జెట్ చిత్రం 'పెద్ది'. ఎంతో కాలంగా మెగా అభిమానులు, సినీ ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ చిత్రం ఎట్టకేలకు థియేటర్లలోకి వచ్చి బ్లాక్‌బస్టర్ టాక్‌ను సొంతం చేసుకుంది. ఆటలోనూ, పోరాటంలోనూ తిరుగులేని ఛాంపియన్‌గా నిలిచిన 'పెద్ది'.. బాక్సాఫీస్ వద్ద కూడా అదే స్థాయిలో సరికొత్త రికార్డులను సృష్టిస్తోంది. రామ్ చరణ్ తన అద్భుతమైన నటనతో అభిమానులను మెప్పించగా, ఆర్ఆర్ఆర్ తర్వాత ఆయన ఖాతాలో ఘన విజయం పడటంతో థియేటర్ల వద్ద సంబరాలు అంబరాన్ని తాకుతున్నాయి. ఈ నేపథ్యంలో చిత్ర నిర్మాణ సంస్థ 'పెద్ది' మొదటి రోజు అధికారిక కలెక్షన్ల వివరాలను వెల్లడించింది. ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా తొలిరోజే ఏకంగా రూ. 135.36 కోట్లు వసూలు చేసి ప్రభంజనం సృష్టించింది. ఈ విషయాన్ని ప్రకటిస్తూ మేకర్స్ 'బాక్సాఫీస్ ఛాంపియన్' అంటూ ఒక పవర్‌ఫుల్ పోస్టర్‌ను కూడా విడుదల చేశారు. తొలిరోజే ఈ స్థాయి వసూళ్లు సాధించడంతో సినిమా లాంగ్ రన్‌లో మరిన్ని సంచలనాలు సృష్టించడం ఖాయంగా కనిపిస్తోంది.

ON BEHALFOF RRR MEDIA PRIVATE LIMITED. 2-3-603/49A, PATELNAGAR, AMBERPET, HYDERABAD.TELNGANA 500013..
EDITOR:RAMAN RAJU RATHNA.RNI NO:TG/2024/1093, Email:ramannews9@gmail.com Phone:9949152838,7013794396